ఎవరికెవరు

[కథ]

పా. వ.

వచ్చేళ్లకి మళ్లీ మా ఊరు వెళ్లాను - క్రితం నేదరిలో.

ఆ ఊరు అట్టే మారకపోయినా ఊళ్లో ముఖాలు కొత్తగా ఉన్నాయి. చిన్న వాటిక్కీ గీతులలో ఇద్దరు కనబడ్డారు. కాని సుఖాలు అప్పటి సుఖాలు కావు. మీసాలు వల్లబడ్డాయి. ఒకతను రెండ్లేళ్ల కొడుకుని ఎత్తుకుని కనబడ్డాడు. ఏవో పలకరించుకున్నాం. రెండుమాటలే మాట్లాడుకున్నాం. ఇనివరకులా మాట్లాడుకోలేనందుకు చిన్నబుచ్చుకున్నాం. బాగా మళ్లీ తప్పకుండా కలుసుకునే పద్ధతిమీద విడిపోయాం. ఇంక మళ్లీ కలుసుకోకూడదని కూడా అనుకున్నాం.

వేపచెట్లలో మావాళ్లంతా పొలంలో ఇంట్లోకి సూరిపోయారు. వెనుకతోట అండే రోజుల్లో అలవా టది. వెనుక తోటలు పోయాయి అలవాటుమాత్రం పోలేదు.

పొలంలో ఇల్లు చిన్నది. అంచేత రెండు పెద్దచింత చెట్లకింద స్థలం బాగుచేసి మగవాళ్లంతా అక్కడ విశ్రమిస్తారు.

పాలేరువచ్చి చింత చెట్లకింద నీళ్లుజల్లాడు. జనులు నేత తాటాకుచాపలు రెండు పరిచాడు. అంతా కూర్చున్నాం. పాలేరు నాకేసి కొత్తగా చూసి వెళ్లిపోయాడు. వెళ్లిపోతూఉంటే బాబయ్య పిలిచి చెప్పాడు, "ఒరేయి! అబ్బాయి వొచ్చాడు. ముంజికాయలు ఏమన్నా కొట్టి నీళ్లకొట్టిలో పడెయ్యి."పాలేరు నావేపు చనువుగా చూసి వెళ్లిపోయాడు.

ఊళ్లోంచి అయిదారుగురు పెద్దలు వచ్చారు. ఇద్దరు వన్నెరుగుచు. చింతచెట్టు తొర్రలోనించి కొత్తపేక తీశారు.

"ఏరా! బేస్తు ఆడతావా?" అన్నాడు బాబయ్య.

"ఆడనయ్యా. బద్ధకంగా ఉంది."

"అయితే ఆ చింతచెట్టుకింద మంచం వాల్చుకుని పడుకో. చల్లగా ఉంటుంది. ఇదుగో దిండు."

ఇంట్లోకి వెళ్లి నాసంచీలో పుస్తకం తీసుకుని రెండో చింతచెట్టుకిందకి వెళ్లాను. మొదటిచింతకి ఒక ఏళ్లయిగజ్జాలు రెండో చింత ఉంది. మంచం వాల్చి పడుకున్నాను. పుస్తకం విప్పాను గాని, చదువుసాగలేదు. తెడిసిన ఎండు నేలవాసన దృష్టిని చెదరగొడుతోంది.

సాగరం ఊళ్లోంచి గావుకు, వస్తో పలకరించాడు, "ఎప్పుడొచ్చావురోయి?" వచ్చి మంచంమీద కూర్చున్నాడు. ఆచనువు, నాకు కొంచెం చిరాకుగా ఉంది.

సాగరం మాకు కొంచెం దూరపుచుట్టం. నాకంటే బాగా పెద్ద.అయినా నేనూ అతనూ కలిసి చదువుకున్నాం. పెళ్లి అయిన కొద్ది రోజులకే అతను చదువు మానేశాడు. ఈగడిచిన పదిపదిహేను సంవత్సరాలలోనూ అతను బాగా పాడయిపోయాడనీ, ఆస్తి అంతా పాడుచేసుకున్నాడనీ మాబాబు చెప్పుకుంటూ ఉండేగా విన్నాను.

"నీకేమన్నా పిల్లలా?" అని అడిగాడు, పక్కమంచం వాల్చుకుని పడుకున్నాడు.

"లేరు" అన్నాను.

"నాకిద్దరు. పెద్దది ఆడపిల్ల. ఎరుగుదువు కూడా? అప్పుడు నీదాడు నాలుగేళ్లది. మొన్నన్నే పెళ్లిచేశాను. రెండోవాడు కుర్రాడు. పదేళ్లుంటాయి. వాడిపురుటిలోనే పోయింది మా ఆవిడ."

నేను కుడిచెయ్యి దిండుమీద అన్ని అతని వేపు తిరిగి చూశాను. అతను అప్రయత్నంగా వెనకటిరోజుల్లోకి లేదుకుంటూ పోతున్నాడు. వెల్లగిలపడుకున్న అతనికళ్లు ఎక్కడో ఆకాశంలో చెదురుకుదురుగా ఉన్నాయి. ఆవతల జేస్తు ఆట, చుట్టుపాగలూ, కొద్దిగా కనబడుతున్నాయి. దిమ్మ అవతల చేలోనించి వంకుతున్న తాటిచెట్లం వాసన కొట్టింది. సాలీల పాటెంలోనించి విరామంలేని మగ్గంచప్పుడు స్పష్టంగా వినబడుతోంది.

"బేస్తు మొదలు పెట్టాను వాళ్లు"అన్నాను నేను కొంచెం అనాలోచితంగా.

"పోనిద్దూ. రోజూ ఉన్నదేగా!"

నేను ఆమాట అన్నందుకు కొంచెం కొచ్చుకున్నాను. తరవాత అడిగాను.

"ఏ ఊరిద్దావు మీ అమ్మాయిని?"

"ఇక్కడే కాపరం. మనవాళ్లందరికీ ఎంతసర్దుగా ఉండవలుకున్నావు ఆబ్బాయి! ఊరికి పలవాలు ఇచ్చేవాళ్లేగాని, ఒక్కడూ సమయానికి సహాయం చెయ్యడు. వాళ్లు జైదీకులు. నాలుగు మెతుకులు తినడానికి ఉంది. గౌరవంగా చేసుకుంటూ మన్నారు. నేనిక ఏమీ ఆలోచించలేదు మనవాళ్లయితే ఏమన్నా సెత్తిమీద రాయొత్తేశేటివి?"

ఆతని గొంతుకలో నిందారోపణ ఏమీ లేదు. మనువుగా అతను తనహృదయం విప్పుకుంటూ ఉంటే-నాకు కొంచెం చిన్నతనంగా అనిపించింది. వెచ్చనిగాడుపు కొంతచల్లబడి వంటికి తగులుతోంది. ఇంక కదల నవసరంలేని పరిస్థితి ఏకూ ఏర్పడ్డట్టు మనస్సు నిశ్చింతగా స్వస్థంగా ఉంది ఒకక్షణం అతను మాట్లాడకుండా పడుకున్నాడు.

సాగరం మళ్లీ మొదలు పెట్టాడు.

"నా సంగతి అంతా వింటే నీకు ఎట్లా అనిపిస్తుందో! అయినా నువ్వు కొంత వినే ఉంటావు. ఏమిటో, అంతే చినటానికిమాత్రం ఏముందిలే."

నేను జవాబు చెప్పకుండానే అతనివేపు చూస్తున్నాను. అతను ఆకాశంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు.

"పురుగు వచ్చిన వాలుగోనాడు మా ఆవిడ పోయింది. అబ్బ! ఏంరోజులురా అవి. తలుచుకుంటే ఒళ్లు జలదరిస్తుంది. ఆ రోజుల్లో నుద్దును ఏంచెయ్యను? ఒక దాసీదాన్ని కుదిర్చాను, పిల్లాకికి పాలిచ్చే పద్ధతిమీద. దాన్ని చూస్తే నాకు వెలపరం వచ్చేది. ఏవాసన! అయినా ఆ చుంటి పిల్లాడు దానిదగ్గర ఆబగా పాలు తాగుతూ ఉంటే నాకు ఈర్ష్యగా ఉండేది. భోజన మా ఆవిడ జ్ఞాపకం వచ్చేది. ఎంత పొంకమయిన మనిషి! అది చచ్చిపోకముందు ఎట్లా నుండేవాళ్లం! ఒక ఆరేళ్ల పాటు! రాజభోగంలాగ ఉండేది. తరవాత ఎన్నో సంబంధాలు వచ్చాయి. కాని నాకు పెళ్లి తలుచుకుంటే వెటుగా ఉండేది."

ఆతను మంచంమీద పక్కకి వంగి చెయ్యి జారి కుడవలో మంచినీళ్లు గ్లాసుతో ముంచుకున్నాడు. సంతృప్తిగా గడగడ తాగాడు. చీప్తీ తీసి మొదలు తుంచాడు. అగ్గితాడు అంటించి పుండెలనిండా పొగ పీల్చుకున్నాడు. చెప్పరాని సన్నిహితమయిన ఇంద్రియ సుఖంతో చింతచెట్టుకింద గాలి అంతా నిండిపోయింది. నేనుకూడా ఇల్లాగేల పడుకుని సిగరెట్టుమీద చేతులు ముడుచుకున్నాను.

"మాణిక్యం చాలా చిత్రమయిన మనిషి. దాని ముఖం చూసి ఇప్పుడయినా సరే దాని వయస్సు నువ్వు కనుక్కోగలవా? ఎవరే మనుకుంటే ఏంగాని, అల్లాంటి మనిషి మళ్లీ నాకు కనబడలేదు. మళ్లీ పెద్దప్రేమా గీమా అనుకుంటా నేమో! అదేం కాదు. కాని ఎంత నుండి అనుకున్నావు! అయినా ఎంత దొంగ ఉండ!

"మొదట అందరికీ ఉంపుడుకత్తెలు ఎల్లా అలవా టవుతారో నాకుఅల్లా అలవాటు అవలేదు. ఒకవేళ అందరికీ నాకులాగే అలవాటవుతారేమో నాకు తెలియదు. మొట్టమొదట రైల్లో కలుసుకున్నాం. ఆమె పడుకుంది. రైలుపెట్టెనుమ్మదగ్గర ఎంతో మంది నిలబడ్డారు. నేను తోసురుని లోపలికి ఎక్కాను. ఆమెను లేవబోతే ఎదురుబల్ల మీద కూర్చున్న నల్లటిమనిషి ఒకడు అడ్డు పెట్టాడు. కొంచెం ఘర్షణ అయింది. అప్పుడు నాకు మంచీ చెడ్డా కూడా తెలియకుండా పోయింది. ఆమె ఒకసారి కళ్లు విప్పి బొద్దిగా చూసి మళ్లీ మూసుకుని నిద్ర నటించింది. నేను స్వచ్ఛంగా చూశాను. నాకు చిరాకు వేసి ఆమెను మోటుగా లేపాను ఆమె లేచింది, నేను పక్కని కూర్చున్నాను. ఇంకా ఏదో గట్టిగా మాట్లాడుతున్నాను— రైల్లో కొందరు నిద్రపోవడం, మిగతావాళ్లు ఏడవస్తో నిలబడ్డం బస్సైరా వస్సైరా. చటుక్కుని ఆమె అతిదీనంగా గొంతుక పెట్టి అంది'

'మన్నించండి బాబూ! ఇంతమంది నిలబడ్డారని నూళ్లేరు.... ఏరా! బావయ్యా! లేపమని నెప్పలేమా? మన్నించండి బాబయ్యా! కొంచెం కొంటెగా నలతగా ఉంది?"

"నా వాగ్ధోరణి ఆడ్డిపోయింది. నేను తెల్లబోయి ఆమెవేపు చూశాను. ఆ మొదటి చూపులో ఆమె పాతికేళ్ల అమాయకురాలయిన కన్నెపిల్లలాగ నాకు కనబడింది. కాని ముఖం చూసి ఇప్పుడయినా ఆమెకు అంతకంటే వయస్సు ఉంటుందని ఎవరూ అనుకోరు. రైలుపెట్టె ఒత్తిడిలో ఆమె శరీరం నాకు చాలాసార్లు తగిలింది. సాగ్యమయినంత దూరానికి నేను జరుగుతోనే వచ్చాను. అయినా తనులుతోనే వచ్చింది. ఆమె కూర్చాలని తనవొళ్లు నాకు తగిలించిం దని అప్పుడు నాకేం తెలుసు?

"'పోలీసాయన బత్తా జేమోరా ఈ రేత్రికి" అంది ఎదురుగా ఉన్న మనిషితో.

"రాడు."

"ఆ సంభాషణ నేను వినకూడ దనుకుంటోనే శ్రద్ధగా విన్నాను. ఆమె ఊరూ, పేరూ, ఆమెనివాసం అన్నీ నా ప్రయత్నం అక్కర లేకుండానే నా చెవిని పడ్డాయి.ఆమె అతిసైజుగా అన్నీ నాకు తెలియజెప్పింది. అసలే స్తిమితం తప్పిఉన్న నా మనస్సు మత్తుగా పనిచేసింది. నాకు మైకం కమ్ముతున్నట్టు నాకు తెలుసును. కాని నేను మళ్లీ తిట్టుకునే ప్రయత్నం చెయ్యలేదు. ఉన్నట్టుండి నావేపు తిరిగి అడిగింది.

"మీ రేవూరండి?"

"నిడిదవోలు...కాదు...ఇప్పుడు తెణుకు వెడుతున్నాను." అన్నాను. ఆమెఊరు తణుకు. నే నసలు నిడదవోలులోనే టిక్కట్టు కొన్నాను. వెంటనే నే నన్నమాటకి నాలుక కరుచుకున్నాను.

"ఓపాయం చెయ్యాలండి బాబూ! మా పామాను పాలా ఉంది. కొంచెం గేటు దాటిపోయేదాకా కొంత సామాను మీకింద పెట్టండి బాబూ! మీకు పుణ్యం ఉంటది."

"నే నేమీ సమాధానం చెప్పలేదు. కాని ఆమెతో అనేళ తణుకులో దిగిపోగింది.

'ఏసంగతంతా మా ఆవిడకి తెలియదు. నీకూ ఏమంతా. ఈరోజు మొదట నీకూ నాకికీ సంబంధం లేదని చెప్పమన్నాను. నీకు ఎన్నికుండెలు అన్నాయి? ఇంతకూ నువు చేశావు?'

'మా బావయ్య ఉత్తరం రాశాడాండీ! ఆడికీ నువ్వే ఈసుగా ఉంది.'

'ఎవడ్తో రాశాడు ఆకాశరామన్న. నన్ను బ్యాంక్ నెల్లిపోవాలి' ఆమె ఒకక్షణం మాట్లాడలేదు. ఏదో ఆలోచిస్తూ నిలబడి ఉంటుంది. తరవాత నెల్లగా అంది.

'బావయ్యగారు కోపంజేశారు. ఒక్కతూరి ఆడిని నూసి పోతాను. ఆరికాళ్లమీద పడి శెలవుచ్చుకుంటాను. ఈనాటి సంబంధ మాంతి బాబూ? ఒక్కతూరి ఆరుకనబడరూ?'

'కనబడరు' అన్నాడు మా అన్నయ్య వాడు అంతకఠినంగా మాట్లాడినందుకు నాకు కోపం వచ్చింది. తలుపు తీసుకుని ఇంతలికి రాబా లనిపించింది. కాని మంత్రించినట్టుగా అల్లాగే కూర్చుండిపోయాను.

'బావగారు! దయుంచండి. ఆరికి నాదాల్లకి నాదణ్ణాలు. ఆరికి నా ఉత్తరం రాసుకుంటానండి. శలవండి? ఆమె నెమ్మదిగా వెళ్లిపోయింది.

"నాసంబంధమీద ఒక పెద్దబరువు దిగిపోయింది. కొద్దిరోజుల్లో పొలం బాలాసుట్టుకు అమ్మేసి అప్పుతీర్చాను. ఇప్పుడు మిగిలినదల్లా రెండెకరాలూ, ఆ యిల్లూ"

సాగరం మళ్లీ మంచినీళ్లు తాగాడు. పెద్ద తనంలో సహా నన్నంటే చిలిపితనం ఏదో గాలిలో కదిలి కొంచెం భ్రమపెట్టింది-అయిదేళ్లలో ఆస్తినంతా అమ్మి వెయ్యగలచిలిపితనమే! చిన్నతనంలోనే పెద్దతనం, బార్యత అలవాటయిన నేను కుతూహలంగా కథ వింటున్నాను.

"తరవాతికథ నువ్వింకా వినలేదు!"

"రెండునెల్లు గడిచినతరవాత మారడిన ఒకనాడు హఠాత్తుగా మాయింటికి వచ్చింది. ఎప్పుడూ రాని ఆమె ఎందుకు వచ్చిందా అని నాకు చాలా ఆశ్చర్యం వేసింది. వచ్చీ రావడంలోనే పెద్ద శోకంతో మొదలు పెట్టింది."

"బాబోయి! మాకాపరం ఎల్లాగయినా నిలబెట్టు బాబూ! నీ గడ్డం పట్టుకుని బతిమాలుతాను. బిడ్డ పుడితే నీ పేరు పెట్టుకుంటాను!"

"ఏమిటమ్మా! అంతకంగారు పడుతున్నావు? ఏం జరిగింది?"

"ఇంకకుంది బాబూ! దానివల్లో పడిపోయారోయి. ఇంతవరకూ నాకాసుల పేరు ఒకటే పోయింది. ఇంక కొంపా గోడూ నట్టేట్లో కలిసిపోతాయి తండ్రీ!" నాకు కాళ్లూచేతులూ వణికాయి. ఏమీ బోధపడలేదు.

"ఎవరమ్మా అది?"

"ఇంకెవరు బాబూ ఆ మాణిక్యం"

"నాకు తల గిర్రున తిరిగినట్టు అనిపించింది. మావదిన సముద్రమధ్యంలో ఒక చిన్న కర్రముక్క పట్టుకుని గట్టు జేరుకోడానికి గిలగిలకొట్టుసంటో ఉన్న ప్రాణి లాగ కనపడింది. ఆమెకు ఆకుణాలో నిద్దలేదు, మానంలేదు, తెలివిలేదు, ఆలోచనలేదు. ఆమెను ఓదార్చి నేను తణుకు బయలుదేరాను"

గాడుపు కొంత ఎక్కువయింది. ఉండి ఉండి ఊపిరి పీల్చుకోవలసినంత ఉక్కగా ఉంది గాలి. పచ్చని చెట్లవనం మధ్య ఎండ హుర్రం కంటికి జిగజిగ మనిపించనంలేదు. బావపళ్లమై మనస్సు శరీరం ఏవో పెద్ద శక్తికి లోబడి నిస్సహాయంగా పడిఉన్నట్టు నిస్పృహ గొలిపింది. కాని ఆ నిస్పృహలో చెప్పరాని విశ్రాంతి సంతృప్తి ఉన్నాయి. జీవితమంతా ఒక శక్తికి లోబడిన ఆటలాగ అనిపించింది.

"తీరా తణుకు జేరుకున్న తరవాత ఎందుకో పట్టసగలు ఆమె ఇంటికి వెళ్లడు అసంగత మనిపించింది. ఊళ్లో తిరుగుతూ ఉంటే మా అన్నయ్య కనబడ్డాడు. నన్ను చూసేసరికి వాడి నుదుటిమీద ముడతలు పడ్డాయి. మావదిన నాదగ్గరకి వచ్చి చెప్పిన సంగతంతా చెప్పాను. మావాడు నడుటి మీది చెమట తుడుచుకొని అన్నాడు.

"కట్లకాసులు పేరు! తను ఏదో పెళ్లికి బయలుదేరుతున్నట్టు, తన నగ లేవీ లేనటూ, ఏవన్నా ఎరువు తెచ్చి పెడితే పనితో పిస్తాననీ అంది. తీసికెళ్లి ఇచ్చాను. పెళ్లి నించి తిరిగి వచ్చిన తరవాత కాసులపేరు తనే నాదగ్గరకి పట్టుకొచ్చింది. మెళ్లో వేసుకుంది. 'నా మెళ్లో బాగాలేదూ?' అంది. తరవాత అద్దంలో చూసుకుంటో అంది, 'మీవత్తో ఇచ్చింది మళ్లీ పుచ్చుకుంటారా? నాకింక దాన్ని ఎల్లా అడగాలో తెలియలేదు!

"ఒక క్షణాకాలం అన్నచక్కులుని ఆసమయంలో అనిపించినట్టు ఇంకెప్పుడూ అనిపించలేదు. పగలంతా ఏవేవో మాట్లాడుకోకుండా నూళ్లలువరండాలో కూర్చున్నాం. సాయంత్రం అవుతోంటే నా అన్నయ్య లేచాడు. 'ఒరేయి? నే నిటికి పోతాను. ఎల్లాగయినా దాంతో" నువ్వు వెళ్లిమాట్లాడరా!' అన్నాడు.

"నువ్వు వెళ్లడం నూనేస్తేసరి దాంతో మాట్లాడేది దేమిటి?" అన్నాను నేను

"అల్లా నాకు మనశ్శాంతి ఉండదురా, వెళ్లి తెగతెంపులు చేసుకోవాలి" మా అన్నయ్యని చూస్తే వలలో పడికొట్టుకుంటున్న పెద్దచేప నాకు జ్ఞాపకం వచ్చింది.

"మా అన్నయ్య వెళ్లిపోయాడు. నాకు సాయంత్రం అవుతుండగా చిరాకు హెచ్చిపోయింది. పెద్ద ఉద్రేకంతో ఆమె ఇంటికి వెళ్లాను. నేను ఎన్నిట్లు తిట్టానో గుర్తులేదు. నాకు బల్లు తెలియలేదు. ఆమె నన్ను చూసి వింతగా లేచి నిలబడింది. అన్నీ వింది. నేను ఆయాసపెట్టి ఊరుకున్న తరవాత మంచం చూపించి కూర్చోమంది. నేను కూర్చోలేదు, మీ అన్నయ్యగారు కనబడ్డారనుకుంటానా' అంది. నేను తల ఎత్తి చూశాను. ఆమె ఒక పెట్టెలోంచి కట్లకాసులపేరు తీసింది. మెడలో వేసుకుంది. మెల్లగాఅంది, 'మీఅన్నయ్యగారిని కాను. మీ వొదినగారి దనుకుంటా!' అంది. నా మెడ్లో ఎవరో ఉరితగిలించి లాగుతున్నట్టు అనిపించింది నేను జోరుగా అన్నాను.

"నీకు సిగ్గు లేదు, జాలి లేదు, కనికరం లేదు!" ఆమె నా వేపు చూస్తూ అంది.

"పాపం మీ వొదినగారికి కట్టుగా వుంటది. ఇది పట్టికెళ్లి ఇచ్చేత్తారా?" ఆమె మెడలోంచి కాసులపేరు తీసింది. నాకు చిరాకు వేసుకొచ్చింది.

"అయితే అసలు ఎందుకు పుచ్చుకున్నావు?" ఆమె చేతులో కాసులపేరు ఊడలాగి నేను చప్పుని గుమ్మంలోకి తిరిగాను. ఆమె చటుక్కుని గుమ్మంలోకి వచ్చి చలుపువేసి అడ్డుగా నిలబడింది.

"కొంచెంసేపు మంచిచెడ్డా మాట్లాడుకుందాం" అంది.

"నీకూనాకూ మంచిచెడ్డా ఏమున్నాయి?"

"మీమంచే నామంచి. అయితే కట్లసంబంధం ఊరికేపోద్దా?" ఆమె చూసినచూపులో ఒక నిర్వేదం నన్ను బంధించివేసింది. నేను అక్కడ ఉన్న మంచంమీద చతికిలబడ్డాను. ఆమె అంది.

"మీరు ఈ రెండు లూ నన్ను నూడాలని అనుకోలేదూ? ఎప్పుడయినా ఒక్కసారయినా?.....ఉత్తి అలవాటు పద్ధతినే మీ అన్నయ్యగారితో పరిచయం అయింది. అయినా మిమ్మల్ని తలుచుకోని రోజు లేదు. మీ రంతా శనుత్రోహం అనుకుంటారు. అలవాటుసాష్టాన పోటంట మాటలాడ్తాయుంటే. ఒక్కతూరి నూస్తే నే అరిగిపోతారా? ఎంతకోప మొచ్చిందండి మీకు!.....అయ్యోల మీ రేమనుకున్నారో! నేను నిజంగా ఆరూల మీతో అంతా చెప్పుకుందామనుకున్నాను. ఆపలేనంటే అన్నానుగాని మీకు గాయం ఎక్కడ నూపించను? దొంగతనం ఎల్లాగా దొరికిపోను మీరసలు లోపలికి రానిస్తేనా?"

"నే నూరికే వెనకటిసంగతులు ఆలోచిస్తుకుంటో కూర్చున్నాను. నాకు మాట లేవీ తోచలేదు. ఆమె మళ్లీ మొదలుపెట్టింది:

"నాకు జాలీగీలీ లేదంటారు మీరు. ఏమో భగవంతుడి కెరిక. నే నెంతబాధ పడ్డానో."

"అయితే నే నిచ్చినడబ్బంతా నాకు పంపించేయ్యకపోయావా? నీకు జాలేమిటి? అంత జాలే ఉంటే మళ్లీ మా అన్నయ్య నెందుకు పట్టుకున్నావ్?"

"మీఅన్నయ్యగారి కాసులపేరు మీకు నేనిచ్చెయ్యలేనూ? మీడబ్బు మీకు పంపించానన్నకోండి, మీరు మళ్లీ నాకు దొరుకుతారా?"

"కొంగమాటలు. నన్ను మించినవాడిం కొకడు దొరుకుతాడు."

"లేదులేదండి బావయ్యగారు.మీలాంటి మనిషి ఇంకో దుండడు. ఎంతపంతోషంగా గడిచిపోయాయి! ఆ అయిదారోజ్లూనూ! మీలాంటిమనిషి ఇంకో ఉండడు! ఏమయితే నేమి, ఏదో కొంతిసరదాలో పడిపోయి అంత దొంగపని చేశాను. ఇదివరకు ఎన్నిస్నేహాలున్నా నాకు మనిషిని నూస్తే బయమేసేది ఎరగను, ఏమూలనుంచెబుతీసినపని చేస్తున్నా సరే. కాని మీతో గడిపిన ఆ అయిదేళ్లూ మిమ్మల్ని నూస్తే గాబరాగా ఉండేది. అయినా ఏదో ఎదనబుద్ధి.బుద్ధి చిలిపి. పాతఅలవాటు పట్టుకు వచ్చేద్దు, మాఅమ్మవాటిదో శాస్త్రవాటిదో అప్లికేషన్లట్టిపోయి ఉంటది. అయినా ఎప్పుడయినా ఇల్లా అనిపించిందా?"

"నేను క్రమంగా కరిగిపోయాను. ఆ మంచంమీదే సంతృప్తి కన్నీళ్లలాగ నాలో ప్రవహించింది. ఆమె ఆగి ఆగి రహస్యం అడిగినట్టుగా అడిగింది."

"ఏమండీ బావయ్యగారూ! నే నంటే మీకు సరదా లేదండీ?" నే నామాటలకి సమాధానంగా అర్ధరాత్రి అక్కడే ఉండిపోయాను.

"మావదినకాసులపేరుకోసం నేనమ్మడు కొయాను. ఏమయినా అంతటి మనిషిని నేను మళ్లీ చూడకపోగు. మాఅమ్మాయి పెళ్లికి రెండువేలు ఇచ్చింది. దాని కే మవసరం? అబ్బాయి! ఈలోకంలో చివరకి ఎవరికవగో!"

సాగరం మళ్లీ మంచినీళ్లు తాగాడు. వెల్లగిల పడుకున్నాడు.

ఎండ ముదిరి చెమట పోస్తోంది.తరవాత ఎవరమూ మాట్లాడలేదు సాగరంకల్మషం లేని మనస్సు నిశ్చింతగా నిద్రలో మునిగిపోయింది. నాకు నిద్ర రాలేదు. నేను లోకంలో అనుబంధాలనుగురించి తేగ ఆలోచించాను. కాని చివరికి ఆ విషయం తెగలేదు. ఎవరికి ఎవరో.

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty St., Madras.

సబ్బుల ధరలు హెచ్చినవి

ముడిపదార్థములయొక్క ధరలు విపరీతముగా పెరుగుటచే సబ్బుల ధరలు పెంచవలసివచ్చినది. ఈ హెచ్చు ధరలు అమలులోకి పెట్టి తద్వారప్రజలయొక్క ఖర్చు యెక్కువ చేయవలసివచ్చినందుకు లివర్ బ్రదర్సు వారు మిక్కిలి విచారించుచున్నారు ముడి పదార్థములయొక్క ధరలు కంట్రోలు చేసేవరకుగాని లేక వాటిపై విపరీత లాభములను తగ్గించేవరకుగాని సబ్బులు తయారుచేయువారు ఏమియు చేయజాలరు.

ఈ క్రింద వివరించిన ధరలు సరసమైనవనియు, ధరలువీలగునంత తక్కువగాయుంచుటకు చేయదగిన ప్రయత్నములన్నియు చేయబడు ననియు ప్రజలను నమ్మించదమైనది.

సబ్బుల సరసమైన ధరలు

31-5-43 నుంచి మరల తెలియచేయు వరకు

ఈ దిగువ సుదహరించిన ప్రఖ్యాతిగాంచిన వస్తువులకు ప్రస్తుతపు కాలమాన పరిస్థితులనుబట్టి యీక్రింద వివరించిన ధరలు రైలుదసలు కలిగినటునంటిన్నీ, వర్తకపుగాని జమీందారి పన్నులుగాని విధింపబడినటువంటి ప్రదేశములలో సరసమైనవి.

సన్‌లైటు	..	పెద్దది	..	అ.	3-6
,,	..	చిన్నది	..	,,	2-3
లైఫ్‌బాయి	..	పెద్దది	..	,,	4-0
,,	..	చిన్నది	..	,,	2-0
లక్సు టాయిలెట్	..	పెద్దది	..	,,	5-0
,,	..	చిన్నది	..	,,	1-9
లైఫ్‌బాయి టాయిలెట్	..	పెద్దది	..	,,	5-0
లక్సు	..	పెద్దప్యాకెట్	..	రూ.	1-0
,,	..	మధ్యసైజు	..	అ.	8-0
,,	..	చిన్నసైజు	..	,,	4-0
విమ్	..	పెద్దది	..	,,	14-0
,,	..	చిన్నది	..	,,	8-0
గాసేజస్ ఎంప్రస్ పేల్	..	కోపు	..	,,	9-0
గాసేజస్ హాపుసు వైఫ్‌ఫ్రేండు	..	కోపు	..	రూ.	1-4
గాసేజస్ పీల్ బార్	..	కోపు	..	అ.	13-0

ప్రజలయొక్క సౌకర్యార్థమై

లివర్ బ్రదర్సు వారిచే ప్రకటించబడినది

COL-20-1943.

మీ సేవకుని కొక గడియారం కావాలి!

సేవకులకే కాదు, పనిచేయువారందరికి సరియైన కాలం చూపు గడియారం అవసరం. అట్లాంటిది ఈ కీలెస్ లివర్ గడియారాలలో దొరుకుతుంది. కాలాన్ని సరిగా చూపించు నమ్మకమైన యంత్రము. ఇంతకూ దానివెల రూ 28/-లు మాత్రమే.

కొంతమంది వర్తకులు అనామక గడియారాలను అతి పొగడ్తలకు అమ్ముతారు. వాటిలోని నామూనలు మంచివి కావు, అవి నాణ్యమైనవి కావు, వాటికి ఖర్చుపెట్టేబదులు "వెస్టెండ్ వాచ్ కంపెనీ" అను పేరుగల గడియారానికి రూ 28/-లు చెల్చించడం మంచిది. ఆ పేరే నాణ్యతను మీకు గ్యారంటీ.

వెస్టెండు వాచ్ కంపెనీ,

బొంబాయి — కలకత్తా.

పెరిస్కోప్ జేబు గడియారం
15గు హైజు, బెల్ కేసు, రోమన్ లేక అరబిక్ అంకెలుగల సాదా డయలు.....రూ. 28/-
తోడియం డయలుకు రూ 3/- అధికం.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

వేసవికాలమున గోల్డెన్ చందనపు సబ్బు

గొప్ప గొప్పవారిచే వాడబడుచున్నది

స్వచ్ఛమయిన చందనపు తైలముతో శాస్త్రీయముగా తయారుచేయబడినది.

బెంగాల్ కెమికల్సువారి ప్రాడక్టు.

ఏజెంట్లు:—ఎస్. దేశాయి గొండర్ అండ్ కో., 41, బండర్ వీధి, మద్రాసు.